విజయమే లక్ష్యంగా ముందుకు సాగండి



వివరాలు 4లో

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0


ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక : 205 సంపాదకులు: కలిచేటి వెంకయ్య సోమవారం 22 జూన్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

## ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం







- టెక్నాలజీకి ఆధ్యాత్మికను అనుసంధానిస్తే అన్‌స్టాపబుల్
- ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని అమలు
- భారత శక్తిని ప్రపంచానికి చాటుతున్న ప్రధాని సేవలు శ్లాఘనీయం
- తిరుపతిలో యోగాంధ్ర-2026
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ యోగాసనాలు
- వివిధ క్లిష్టమైన ఆసనాలను సునాయాసంగా వేసిన సీఎం
- సమాజ హితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన ముఖ్యమంత్రి

అమరావతి, (సింధూర దర్శిని) జూన్ 21: ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో యోగా మందిరాలను నిర్మిస్తామని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు రామ్ దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్దతుల్లో సీఎం చంద్రబాబు యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సీఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజీఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రామ్ దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రధాని మోదీ ప్రపంచానికి భారతదేశ శక్తిని చాటుతున్నారు... దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు... ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారతదేశం. ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ పెంచేది యోగానే. యోగాను ప్రజలకు దగ్గర చేసిన రామ్ దేవ్ బాబా కృషి అమోఘం. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్ తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### యోగా కోసం ప్రత్యేక పోర్టల్

"యోగాంధ్ర-2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం. ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం. 1.33 లక్షల సెంటర్లల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేస్తున్నారు. ఇంటింటికి యోగా చేరాలి... ప్రజారోగ్యం బాగుండాలి.. ఇదే ప్రభుత్వ లక్ష్యం. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తాం. యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తాం. స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని

మిగతా 2లో...

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!



- నేడు దేశవ్యాప్తంగా నీట్ రీ ఎగ్జామ్
- నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయిన ప్రధాని మోదీ
- ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- పరీక్ష ప్రారంభమయ్యాకే తన నివాసానికి బయలుదేరిన వైనం
- దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా హాజరవుతున్న నీట్ రీ-ఎగ్జామ్

2 లో

## ఢిల్లీకి చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్

- రిపబ్లిక్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కాంక్లేవ్‌లలో పాల్గొననున్న లోకేశ్
- ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన టీడీపీ ఎంపీలు
- ఏపీ విజన్, పెట్టుబడులపై ప్రసంగించనున్న మంత్రి

**ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. జాతీయ స్థాయిలో రెండు ప్రముఖ మీడియా సంస్థలు నిర్వహించే సదస్సులలో పాల్గొనేందుకు ఆయన ఆదివారం ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ ఎంపీలు సాదరంగా స్వాగతం పలికారు. వివరాల్లోకి వెళితే, రిపబ్లిక్ టీవీ మరియు ఇండియన్

మిగతా 2లో...



## మరింత తీవ్రంగా దాడి చేస్తాం... ఇరాన్ కు ట్రంప్ మరోసారి వార్నింగ్

- లెబనాన్‌లోని అనుకూల గ్రూపులను అదుపు చేయాలని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- లేదంటే గత వారం కంటే తీవ్రమైన దాడులు తప్పవని స్పష్టం
- ఇరు దేశాల మధ్య స్విట్జర్లాండ్‌లో చర్చలు జరుగుతున్న వేళ ఈ పరిణామం
- చర్చల్లో ఇరాన్ అణు కార్యక్రమం, కాల్పుల విరమణపై దృష్టి
- ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య ఘర్షణలతో ఒప్పందం అమలులో సవాళ్లు

**స్విట్జర్లాండ్ :** ఒకవైపు అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో కీలక చర్చలు జరుగుతుండగానే, మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. లెబనాన్‌లోని ఇరాన్ అనుకూల గ్రూపుల కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాలని, లేదంటే గత వారం కంటే మరింత తీవ్రమైన సైనిక చర్య తప్పదని ఆదివారం స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "లెబనాన్‌లో ఇబ్బందులు సృష్టిస్తున్న తమ ప్రాక్సీ గ్రూపులను ఇరాన్ వెంటనే ఆపాలి. అలా చేయని పక్షంలో, మేం గత వారం కంటే ఈసారి చాలా గట్టిగా ఇరాన్‌పై దాడి చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఇటీవల

మిగతా 2లో...



## యోగా నాకు చాలా ఇచ్చింది

### - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి, (సింధూర దర్శిని) జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ యోగాతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. యోగా తనకు లోతైన స్పష్టతను, అంతర్గత పరిపక్వతను అందించిందని, తన ప్రయాణాన్ని అది ఎంతగానో ప్రభావితం చేసిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తన అభిప్రాయాలను పంచుకున్నారు."భారత నాగరికతలో యోగా ఒక అంతర్భాగం. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతమైన బహుమతి ఇది. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను యోగా ప్రోత్సహిస్తుంది. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలి" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే తాను యోగా ప్రయాణం ప్రారంభించానని ఆయన గుర్తుచేసుకున్నారు. "నా మదిలో ఎన్నో ప్రశ్నలతో సతమతమవుతున్న సమయంలో, యోగా నాకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, ప్రగాఢమైన స్పష్టతను, పరిపక్వతను ఇచ్చింది. నా ప్రయాణానికి సరైన మార్గాన్ని

మిగతా 2లో...

## ఢిల్లీకి చేరుకున్న మంత్రి నారా లోకేశ్



(మొదటిపేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ సంస్థలు రేపు (జూన్ 22) నిర్వహించనున్న వేర్వేరు కాంక్లేవ్‌లలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సదస్సుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతను, పాలన విధానాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యంగా 'ఏపీ విజన్', రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతి వంటి అంశాలపై లోకేశ్ మాట్లాడనున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ వేదికలను ఆయన ఉపయోగించుకోనున్నారు. ఈ పర్యటన ద్వారా ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలను జాతీయ స్థాయిలో వివరించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని గంట సేపు వెయిటింగ్!

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది.అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు ఇబ్బంది పడతారని ప్రధాని భావించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ఆయన విమానాశ్రయం నుంచి బయటకు రాకుండా అక్కడే వేచి ఉండాలని నిర్ణయించుకున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత, అంటే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే ఆయన తన నివాసా నికి బయలుదేరారు.మరోవైపు, దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా విద్యార్థులు కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, యువత భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మరింత తీవ్రంగా దాడి చేస్తాం... ఇరాన్‌కు ట్రంప్ మరోసారి వార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలు, లెబనాన్ సహా ఇతర ప్రాంతీయ భద్రతా అంశాలపై చర్చించేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్విట్జర్లాండ్‌కు చేరుకున్న సమయంలోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరు దేశాల మధ్య ఈ నెల ప్రారంభంలో ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అణు అంశాలు, హార్ముజ్ జలసంధి, లెబనాన్‌తో సహా పలు ప్రాంతాల్లో కాల్పుల విరమణపై 60 రోజుల పాటు చర్చలు జరపాలని ఇందులో నిర్ణయించారు. అయితే, దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు, హిజ్బుల్లా మధ్య మళ్లీ ఘర్షణలు చెలరేగడంతో స్విస్ చర్చలు ఆలస్యమయ్యాయి.లెబనాన్‌లో కాల్పుల విరమణను కాపాడే ప్రయత్నాలపై ఉపాధ్యక్షుడు వాన్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి ఒప్పందాల అమలులో కొన్ని ఇబ్బందులు సహజమేనని, పరిస్థితి సున్నితంగా ఉందని అంగీకరించారు. అధ్యక్షుడు ట్రంప్ తమకు పూర్తి అధికారాలు ఇచ్చారని వెల్లడించారు. ఇరాన్ అణ్వాయుధాలపై ఆశలు వదులుకుంటేనే అమెరికాతో సత్సంబంధాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. శాశ్వత కాల్పుల విరమణకు ట్రంప్ కట్టుబడి ఉన్నారని వాన్స్ ఉద్ఘాటించారు.


## యోగా నాకు చాలా ఇచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

చూపింది. క్రియ యోగ, అష్టాంగ యోగ, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన సుదర్శన క్రియ వంటివి ఇప్పటికీ నా దినచర్యలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయి" అని ఆయన వివరించారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషిని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలన్న మోదీ చొరవకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### విశాఖలో ఘనంగా యోగా వేడుకలు

మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంలోని సాగరిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వి. అనిత పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ జి.పి. రాజశేఖర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సంఘాల సభ్యులు, సాధారణ పౌరులు, యువత ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.







## ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం





(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తాం. యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాం. జంక్ ఫుడ్ వద్దు.. ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా పెడదాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహి స్తున్నాం... రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరి చేరదు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం. సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం... సంజీవనిలో యోగాను చేరుస్తాం. రోజుకో గంట యో గా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. నేను 30 ఏళ్ల నుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను.. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడం వల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. నేటి తరం టెక్నాలజీని అడాప్ట్ చేసుకున్నట్టే... యోగాను.. ఆధ్యాత్మి కతను అడాప్ట్ చేసుకోవాలి."అని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షల మంది శిక్షకులు యోగాలో పాల్గొ న్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కా యి...వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, శ్రీనివాస వర్మ, యోగా-నేచురోపతి సలహాదారు మంతెన సత్యనా రాయణరాజు, మంత్రి సత్యకుమార్ యాదవ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, సవిత పాల్గొన్నారు.

## విజయవాడ యువకుడు సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

- విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్టు ఆరోపణలు
- సిట్ ఏర్పాటు చేసిన పోలీస్ డిపార్ట్ మెంట్
- ఐజీ రవి ప్రకాశ్ నేతృత్వంలో దర్యాప్తునకు ప్రభుత్వ ఆదేశం
- సస్పెండైన సీఐ నాగరాజుపై హత్య, ఆధారాల ధ్వంసం ఆరోపణలు
- మే 9న అదుపులోకి తీసుకున్నారని, అప్పటి నుంచి కనిపించలేదని తల్లి ఫిర్యాదు
- సీఎం ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు, సీఐ నాగరాజు విచారణ



విజయవాడ (సింధూర దర్శిని) జూన్ 21:విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడి కస్టడీ మృతి ఆరోపణల కేసు దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అదృశ్యం, కస్టడీ మృతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. శాంతిభద్రతల విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఎం. రవి ప్రకాశ్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సభ్యులుగా ఉంటారని, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక, ఫోరెన్సిక్ సహకారాన్ని పోలీస్ శాఖలోని వివిధ విభాగాల నుంచి తీసుకునేందుకు సిట్‌కు పూర్తి అధికారాలు కల్పించారు. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ సస్పెండెడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అక్రమ నిర్బంధం, హత్య, సాక్ష్యాల ధ్వంసం వంటి ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేయనుంది. మృతుడు సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 19న సీఐ నాగరాజుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 127(4), 127(6), 103(1), 238 కింద కేసు నమోదు చేశారు. సింగ్ నగర్‌లోని ఆయన నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం నాగరాజును అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

### అసలేం జరిగింది?

విచారణ పేరుతో మే 9న తన కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతను తిరిగి రాలేదని తల్లి విజయలక్ష్మి ఆరోపిస్తున్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి, కొట్టి చంపేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, జూన్ 15న సాయి కృష్ణను కోర్టులో హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు విఫలం కావడంతో గడువును జూన్ 29కి పొడిగించింది. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 17న సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించడమే కాకుండా సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు బృందాలు ఇప్పటికే విజయలక్ష్మి, ఇతరుల వాంగ్మూలాలను నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీని, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాయి. సాయికృష్ణను చంపి దహనం చేశారని తల్లి ఆరోపించిన నేపథ్యంలో కృష్ణలంకలోని శ్మశానవాటికలో మే 23 నుంచి 26 మధ్య దహనం చేసిన అనాథ శవాల రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మే 1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని, సాయి కృష్ణ, అతని తల్లి మొబైల్ ఫోన్ల కాల్ డేటా రికార్డులను భద్రపరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది.

## '20 ఏళ్ల వయసులో కంటే 40 ఏళ్లకే ఎక్కువ ఫ్లెక్సిబిలిటీ సాధించాలి'.. యోగా వేదికగా మోదీ ఫిట్‌నెస్ మంత్రం!

- కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికగా జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించిన మోదీ
- ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక థీమ్‌తో వేడుకలు
- 210 భారతీయ రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో 2,500 యోగా ప్రదర్శనలు

**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం (జూన్ 21, 2026) అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక 'రెడ్ రోడ్' వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సభకు స్వయంగా హాజరై, వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు.రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. "మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలి"



అని పిలుపునిచ్చారు. కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా 'దౌడ్ సే ధ్యాన్' (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు.భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి పైగా ప్రధాన నగరాలు, సాంస్కృతిక కేంద్రాలలో యోగా ఉత్సవాలు జరిగాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం కూడా ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది. దేశంలోని కర్ణాటక, ఢిల్లీతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ స్వచ్ఛత, ఫిట్‌నెస్ కార్యక్రమాలతో ముడిపెట్టి సామూహిక యోగా సెషన్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఖరీదైన పరికరాలు అవసరం లేకుండా, కేవలం శ్వాసపై నియంత్రణ, శారీరక సమతుల్యత ద్వారా ఒత్తిడిని తగ్గించి, నిద్రలేమి సమస్యలను దూరం చేసే యోగా విధానం.. ప్రస్తుత ఆధునిక వేగవంతమైన ప్రపంచంలో మానవాళికి ఒక సంజీవనిలా మారుతుందని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సత్‌ప్రవర్తనతో జీవించండి - నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

- తీరు మార్చుకోని వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించండి
- ప్రజా శాంతికి భంగం కలిగించే వారిని గుర్తించి పీడీ యాక్ట్ ప్రయోగించండి



నెల్లూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన నెల్లూరు జిల్లా పోలీసులు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాలు మేరకు, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, కే డి లు , డిసిలు మరియు ఇతర నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు పోలీసు అధికారులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.

### నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

కౌన్సిలింగ్ సందర్భంగా నేరాలకు దూరంగా ఉండి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు రౌడీయిజం, దౌర్జన్యాలు, బెదిరింపులు, గొడవలు, ఇతర శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### మహిళలు, బాలికలపై నేరాలకు జీరో టాలరెన్స్

మహిళలు, బాలికలపై వేధింపులు, లైంగిక దాడులు, అత్యాచారాలు వంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వేగవంతమైన దర్యాప్తు, విచారణ ద్వారా శిక్షలు ఖాయం చేస్తామని హెచ్చరించారు.

### రౌడీ, కేడి , డిసిల కదలికల పై పటిష్ట నిఘా

జిల్లాలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతోందని, ప్రజా శాంతికి భంగం కలిగించే పరిస్థితులు సృష్టిస్తే అవసరమైతే పిడి యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### నేర నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం

జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించామని, మారుమూల ప్రాంతాల్లో కూడా నిఘా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. బీట్ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు.

### మంచి పౌరులుగా జీవించండి

నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా జీవనోపాధి పొందాలని సూచించారు.

### అనుమానాస్పద ఘటనలపై వెంటనే సమాచారం ఇవ్వండి

ప్రజలు తమ ప్రాంతాల్లో అల్లర్లు, గొడవలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే డయల్-112, పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ o91 93929 03413 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

### శాంతియుత జిల్లా నిర్మాణమే లక్ష్యం

జిల్లాను ప్రశాంత జిల్లాగా ఉంచడం, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.



## ప్రశాంతంగా నీట్ పరీక్ష

### పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

గూడూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలో మూడు కేంద్రాలలో నీటి పరీక్ష ప్రశాంతంగా జరిగాయి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థిని విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , ఎస్ కే ఆర్ జూనియర్ కళాశాల, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల మూడు కేంద్రాలలో నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. ఇటీవల జరిగిన పరీక్ష పేపర్లు లీకేజీ కావడంతో దేశవ్యాప్తంగా మరల ఆదివారం పరీక్ష నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మనోధైర్యాన్ని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం



### జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ మరియు సమతుల్య జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల పాల్గొని పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి యోగా ఆసనాలు, ప్రాణాయామం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి కూడా అధిక పని ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రతిరోజూ యోగాకు సమయం కేటాయించడం యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న ట్రైనీలు కూడా యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు."పోలీస్ విధుల్లో ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. యోగా, ధ్యానం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత పెరిగి, విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి" అని సూచించారు. ఫిట్ పోలీస్ - పిట్ సొసైటీ లక్ష్యంతో పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ అడ్మిన్ , సౌజన్య, అప్పారావు, టౌన్ దీక్ష ఘట్టమనేని శ్రీనివాస రావు, గిరిధర్, చంద్రమోహన్, రామకృష్ణ , ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వత్తిడిని నివారించేందుకు యోగ ఎంతో ముఖ్యం ఆర్డీవో అరుణ్ కుమారి



గూడూరు( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; ఆరోగ్య సంరక్షణ కొరకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని నేడు ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడిలో ఉంటున్నారని కొంత సమయం యోగా చేయడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని గూడూరు ఆర్డీవో అరుణకుమారి వెల్లడించారు .అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో అరుణకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు యోగాసనాలు చేశారు. ఆర్డీవో అరుణకుమారి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడిలో ఉంటున్నారని ఒత్తిడిని నివారించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య విషయంలో అలసత్వం వహించకూడదని అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రభుత్వం యోగానంద కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని ప్రజలందరూ తప్పనిసరిగా ప్రతిరోజు కొంత యోగా చేసి మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ రావు ,ఎంఈఓ కాంచన ,టిడిపి నాయకులు కిరణ్ కుమార్ ,కట్టా మురళీకృష్ణ రాజా, సోమశేఖర్ ,పట్టణ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# తారక్ నాథ్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలి

### అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వివి ప్రసాద్




గూడూరు( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; కామ్రేడ్ తారకనాథ్ ఎస్బిఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు ఉద్యోగస్తులందరూ సహకరించాలని రాబోయే ఉద్యోగస్తులు అందరూ తారక్ నాథ్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలని ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వివి ప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని స్టేట్ బ్యాంకులో యూనియన్ నాయకులు తారకనాథ్ 22వ వర్ధంతి సందర్భంగా ఉద్యోగస్తులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వివి ప్రసాద్ హాజరయ్యారు. తారక్నాథ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఉద్యోగస్తులు రక్తదానం చేశారు. జనరల్ సెక్రటరీ వివి ప్రసాద్ మాట్లాడుతూ తారకనాథ్ 33 సంవత్సరాలకే యూనియన్ అధ్యక్షులుగా ఎంపికై , ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అనేక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు . ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తారక్ నాథ్ నేటితరం ఉద్యోగస్తులు ఆదర్శంగా తీసుకొని మంచి సేవలు అందించి యూనియన్ కు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిధర్,విరూపాక్ష రాజు ,వినయ్ కుమార్ , సత్యనారాయణ స్వామి ,భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు .

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ షేక్ కరీమా బేగం



గూడూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; నిబంధనలను ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ షేక్. కరీమా బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ పట్టణంలోని సీఐ కార్యాలయంలో సీఐ కరీమా బేగం మాట్లాడుతూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గూడూరు ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మరియు అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడుతున్నవి. గత నాలుగు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా సర్కిల్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న పలువురు వ్యక్తులపై కేసులు నమోదు నమోదు చేయడమైనది. అదేవిధంగా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయడమైనది. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని , అటువంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని గమనించగలరని , అలాగే ఎటువంటి అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడరాదని హెచ్చరించడమైనది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# యోగ జీవితానికి ఒక ప్రత్యేక వరం: ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం ( సింధూర దర్శిని) 21 చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినా యక స్వామి వారి దేవస్థానం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేవస్థానం అతిథి గృహం ముందర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం నందు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మరియు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు మాట్లాడుతూ యోగ విశిష్టత గురించి తెలియజేస్తూ శరీరాన్ని ఆరోగ్యంగా, మనసును ప్రశాంతంగా ఉంచుతుంది, యోగా జీవితానికి ఒక ప్రత్యేక వరం, మన సిబ్బందికి మానసిక ఒత్తిడి తగ్గేదానికి ఇది ఒక ఆయుధం, ఇది మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిఇఓ సాగర్ బాబు, ఏఈవోలు ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, సి ఎఫ్ ఓ నాగేశ్వరరావు, అర్చకులు, వేదపండితులు, దేవస్థానం సిబ్బంది, యోగ టీచర్ అపోలో టోటల్ హెల్త్ సుభాషిని, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజించండి

### ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం (సింధూర దర్శిని) 21 జూన్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ చేతుల మీదుగా మట్టి గణపతులని పూజించండి పర్యావరణాన్ని సాంప్రదాయాలను కాపాడండి, అనే నినాదంతో వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవం కమిటీ వ్యవస్థాపకులు కుమారస్వామి , అనకాపల్లి వారు కాణిపాకం ఆలయం పుష్కరిణి వద్ద వినాయక స్వామి మట్టి బొమ్మలను ఉచితంగా పంపిణీని ఈ.వో చేతుల మీదుగా భక్తులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీకాంత్, రామ్మూర్తి పాల్గొన్నారు.


## గణపయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



కాణిపాకం ( సింధూర దర్శిని) 21 జూన్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపరెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడం

### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు ( సింధూర దర్శిని ) 21 జూన్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు సెంట్రల్ జైల్లో అక్రమ కేసులో అన్యాయంగా 97 రోజులు జైల్లో ఉన్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కి బెయిల్ మంజూరు కావడంతో ఆయన జైలు నుండి విడుదలైన సందర్భంగా సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కూటం ప్రభుత్వ అక్రమంగా లేనిపోని కేసులు సృష్టించి అన్యాయంగా 97 రోజులు పాటు జైల్లో ఉంచి కక్ష సాధింపులకు పాల్పడ్డారని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే సత్యనారాయణరెడ్డి చేసిన తప్పు అని మండిపడ్డారు. ఒక కేసులో బెయిల్ వస్తే కావాలని ఇంకో కేసులో పిటిషన్ వారింటి వేస్తూ ఆయనను నిరంతరం జైల్లోనే ఉంచేలా కూటమి పాలకులు కుట్రలు పన్నారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైదాపురంలో అంతర్జాతీయ యోగా డే



గూడూరు (సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; అంతర్జాతీయ యోగ డే సందర్భంగా సైదాపురం హైస్కూల్ నందు ఆదివారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ యోగా వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో. మండల విద్యాశాఖ అధికారి , మండల ఏవో మురళి , హై స్కూల్ ఉపాధ్యాయులు ,సచివాలయ సిబ్బంది , అసిస్టెంట్ ఇంజనీర్ , హౌసింగ్ , అధికారులు పాల్గొన్నారు.

# విజయమే లక్ష్యంగా ముందుకు సాగండి

- విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి
- ఆల్ ది బెస్ట్... స్టూడెంట్స్
- నీట్--2026 రీ-ఎగ్జామ్ విద్యార్థులను ఉత్సాహపరిచిన కలెక్టర్ హిమాన్షు శుక్లా
- పరీక్షా కేంద్రాల తనిఖీ - విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చట



నెల్లూరు (సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; ఆల్ ది బెస్ట్... స్టూడెంట్స్" అంటూ నీట్--2026 రీ-ఎగ్జామినేషన్‌కు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నీట్--2026 రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో గల డి.కె.డబ్ల్యూ. కాలేజ్ ఫర్ ఉమెన్ (ఏ), పొదలకూరు రోడ్ , డి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), దర్గామిట్ట పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.పరీక్షా కేంద్రం వద్ద కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచిస్తూ విద్యార్థులకు ధైర్యం చెప్పారు.అనంతరం పరీక్షకు హాజరైన విద్యార్థులతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, కష్టపడి చదివిన అంశాలపై దృష్టి సారించి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. తమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచుకుని పరీక్షను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడిన కలెక్టర్, పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా వారిని ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రశాంత వాతావరణం విద్యార్థుల విజయానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మరోసారి విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" చెబుతూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.నీట్--2026 రీ-ఎగ్జామినేషన్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

# నీట్ పరీక్షా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు
- పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై ఆదేశాలు
- విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ
- అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా సమన్వయంతో పనిచేయాలని సూచన

తిరుపతి ( సింధూర దర్శిని) 21 జూన్ తిరుపతి జిల్లా ; నీట్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన బందోబస్తు చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సూచించారు. పరీక్షా సమయాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

# నక్కల దిన్నెలో యోగ దినోత్సవం

### ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. ఓబులేసు



చాపాడు ( సింధూర దర్శిని) 21 జూన్ కడప జిల్లా ; చాపాడు మండలంలోని ఎన్. ఓబాయ పల్లె సచివాలయం పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో జూన్ నెల 21 వ తేదీ ఆదివారం "అంతర్జాతీయ యోగ దినోత్సవం" ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ ముఖ్యంగా యోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూన్ నెల 21 వ తేదీన దేశ వ్యాప్తంగా ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించబడుతోందని డాక్టర్ ఓబులేసు పేర్కొన్నారు. యోగ ఉద్దేశం దైవంతో అనుసంధానం కావడం, యోగ, ప్రాణాయామం, ధ్యానం, జపం, వంటి వాటిని ఆచరించడానికి ఆలయాలు, దేవాలయాలు, పాఠశాలలు,, యోగ శాలలు అనువైనవి డాక్టర్ ఓబులేసు తెలియజేశారు.అలాగే ఆరోగ్య కరమైన వృద్ధాప్యం కోసం యోగ చేయాలన్నారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ ఎలాంటి రోగాలు లేకుండా, మోకాళ్ళు, కీళ్ళ నొప్పులు, దరిచేరకుండా మానసిక ప్రశాంతతతో ఆరోగ్యంగా ఎలా జీవించాలో గ్రామ ప్రజలకు వివరంగా డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ యోగా దినోత్సవంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య మాట్లాడుతూ 2014 వ సంవత్సరంలో ఐక్య రాజ్య సమితిలో భారత ప్రధాని చేసిన ప్రతిపాదన మేరకు ఐరాస 175 దేశాల మద్దతుతో 2014 లో జూన్ నెల 21 వ తేదీనీ అధికారికంగా ప్రకటించినది. యోగ ప్రాముఖ్యత మరియు పుట్టుక యోగ 5 వేల సంవత్సరాలకు పైగా మన దేశంలో ఉద్భవించిందని , పురాతన అభ్యాసం, ఇది శారీరక,మానసిక మరియు ఆధ్యాత్మికతను రాఘవయ్య, తెలియజేశారు. ఆధునిక జీవన శైలిలో ఒత్తిడిని తగ్గించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పోషిస్తుంది , "యోగ అనేది శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు. చిత్త వృత్తి నిరోధకం ఆధ్యాత్మిక పురోగతికి సోపానం అని రాఘవయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, పంచాయతీ కార్యదర్శి నాగ మల్లేశ్వరి, యం ఎల్ హెచ్ పి కీర్తి, ఎ ఎన్ యం ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్త లు పోతులూరమ్మ, జయమ్మ, సావిత్రీ సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



మనుబోలు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మనుబోలు మండల పరిధి లోని జాతీయ రహదారి పై కొమ్మలపూడి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. నెల్లూరు వెంగళరావు నగర్ డైకాస్ రోడ్డు ప్రాంతానికి చెందిన ఎల్లంపల్లి సాయి (30) మోటార్ సైకిల్ పై నాయుడుపేటకు వెళ్లి తిరిగి నెల్లూరుకి వెళుతుండగా కొమ్మలపూడి క్రాస్ రోడ్ సమీపంలో వంతెన వద్ద రైల్ గార్డును ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపోయాడు. అతనితో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు పరిచారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీ-ఎగ్జామ్

◀ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

◀ నీట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు

◀ బందోబస్తును సమీక్షించిన జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల



నెల్లూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిసేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల నెల్లూరు సిటీ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు విధులను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. నెల్లూరు సిటీలోని 9 కేంద్రాలు, గూడూరు టౌన్‌లోని 3 కేంద్రాలు కలిపి మొత్తం 12 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలను ఎస్పీ సమీక్షించారు. నెల్లూరు సిటీ పరిధిలో ప్రతి పరీక్షా కేంద్రానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయగా, ప్రతి మూడు కేంద్రాలకు ఒక డీఎస్పీ స్థాయి అధికారిని పర్యవేక్షణ కోసం నియమించారు. జిల్లా ఎస్పీ పోలీస్ కంట్రోల్ రూమ్‌తో పాటు క్షేత్రస్థాయి నుండి కూడా పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించారు. ట్రాఫిక్, పెట్రోలింగ్ బృందాలకు దిశానిర్దేశం పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతపై ఎస్పీ ప్రత్యేక సూచనలు చేశారు. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్పందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి అవసరమైన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు రాకపోకల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ మరియు భద్రతా పరంగా తగిన చర్యలు చేపట్టారు. పోలీస్ శాఖ సమన్వయంతో పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఈ భద్రతా ఏర్పాట్లలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సౌజన్య , నెల్లూరు టౌన్ దీక్ష , రూరల్ ఘట్టమనేని శ్రీనివాస రావు మరియు గిరిధర్ పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో సోలార్ విద్యుత్తు



**సహాయక కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి**

బుచ్చిరెడ్డిపాలెం ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ క్షేత్రంలో శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు మొదటి దశ సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఆలయ సహాయక కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సహాయక కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మరియు విద్యుత్ పొదుపు లక్ష్యాలతో దేవస్థానం నందు చేపట్టిన సోలార్ విద్యుత్ వ్యవస్థ మొదటి దశ ఏర్పాటు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. దేవస్థాన భవన సముదాయంపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్యానెళ్లు మరియు ఇతర అనుబంధ పరికరాలు పూర్తిస్థాయిలో అమర్చబడి వినియోగానికి సిద్ధంగా ఉంచబడినవి. సోలార్ విద్యుత్ వ్యవస్థ ద్వారా దేవస్థాన విద్యుత్ అవసరాలలో గణనీయమైన భాగాన్ని సౌరశక్తి ద్వారా తీర్చుకొనే వీలు కలుగనున్నది. దీనివల్ల విద్యుత్ బిల్లులపై అయ్యే వ్యయం తగ్గడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దేవస్థానం తన వంతు సహకారాన్ని అందించనున్నది. ఆలయ అభివృద్ధి మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా ఈ సోలార్ విద్యుత్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని దేవస్థాన అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా సుస్థిర అభివృద్ధి, హరిత శక్తి వినియోగం మరియు ఆధునిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు పనులను సమయానుకూలంగా పూర్తి చేసిన ఇంజనీరింగ్ సిబ్బంది, సంబంధిత సంస్థ ప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ దేవస్థానం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడమైనది. పర్యావరణహితమైన చర్యల ద్వారా దేవస్థానం ఆదర్శవంతమైన సంస్థగా నిలిచే దిశగా ముందుకు సాగుతున్నదని అధికారులు పేర్కొన్నారు.

# ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్: భారత జట్టు ప్రకటన

◀ కోహ్లీ, బుమ్రా రీఎంట్రీ.. జైస్వాల్ ఔట్

◀ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు బాధ్యతలు

◀ గాయం నుంచి కోలుకున్న విరాట్ కోహ్లీ, విశ్రాంతి తర్వాత బుమ్రా పునరాగమనం

◀ కోహ్లీ రాకతో సెంచరీ చేసిన యశస్వి జైస్వాల్‌ను తప్పించిన సెలక్టర్లు

◀ గాయం కారణంగా ఐర్లాండ్ టీ20 సిరీస్‌కు వరుణ్ చక్రవర్తి దూరం



ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఆదివారం ప్రకటించింది. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా జట్టులోకి పునరాగమనం చేశారు. జూలై 14న ప్రారంభం కానున్న ఈ పర్యటనకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఐపీఎల్ 2026 సందర్భంగా కండరాల గాయంతో బాధపడిన విరాట్ కోహ్లీ, ఇటీవలే ముగిసిన ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. అయితే, అతను పూర్తి ఫిట్‌నెస్ నిరూపించుకున్న తర్వాతే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ స్పష్టం చేసింది. ఇక, పనిభారం కారణంగా ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు విశ్రాంతి తీసుకున్న జస్ప్రీత్ బుమ్రా కూడా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్ పరిస్థితుల్లో భారత పేస్ దాడికి అతడు నాయకత్వం వహించనున్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై చివరి వన్డేలో సెంచరీతో అదరగొట్టిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై సెలక్టర్లు వేటు వేశారు. కోహ్లీ రాకతో అతడికి చోటు దక్కలేదు. మరోవైపు, సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు కూడా ఎంపిక కాలేదు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గాయం నుంచి కోలుకుంటున్న క్రమంలో అతను ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. గత సిరీస్‌లో ఆకట్టుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గుర్నూర్ బ్రార్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్‌లో భారత పర్యటన జూలై 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డేతో ప్రారంభమవుతుంది. రెండో వన్డే జూలై 16న సోఫియా గార్డెన్స్‌లో, మూడో వన్డే జూలై 19న చారిత్రక లార్డ్స్ మైదానంలో జరగనుంది.

**ఐర్లాండ్ సిరీస్‌కు వరుణ్ చక్రవర్తి దూరం**

ఇదిలా ఉండగా, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐర్లాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు దూరమైనట్లు బీసీసీఐ ధ్రువీకరించింది. ఐపీఎల్ 2026లో ఎడమ కాలికి గాయపడిన అతను ప్రస్తుతం కోలుకుంటున్నాడని, పునరావాసం చివరి దశలో ఉందని బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. భారత్, ఐర్లాండ్ మధ్య టీ20 సిరీస్ జూన్ 26 నుంచి జరగనుంది.

**ఇంగ్లండ్ పర్యటనకు భారత వన్డే జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, గూరనూర్ బ్రార్. (లిఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుంది) ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు (సవరించిన): శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ.



# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ: కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సం2బంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ధనుంజయ గౌడ్ మృతి బాధాకరం

◀ పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ



గూడూరు ( సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; ధనుంజయ గౌడ్ మృతి బాధాకరమని పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ తెలిపారు. నానాజీ మాట్లాడుతూ చిల్లకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ధనుంజయ గౌడ్ శనివారం సాయంత్రం మృతి చెందారని, సమాచారం తెలియడంతో ఆదివారం ఉదయం ధనుంజయ గౌడ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి , మాజీ సర్పంచ్ రామ్మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో క్రమశిక్షణ మానసిక ప్రశాంతత

◀ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , కందుకూరు పరిశీలకులు మట్టం శ్రావణి రెడ్డి



గూడూరు (సింధూర దర్శిని) 21 జూన్ నెల్లూరు జిల్లా ; మండల పరిధిలోని చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి , కందుకూరు పరిశీలకులు మట్టం శ్రావణి రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఆదివారం విద్యార్థులతో కలిసి యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. క్రమశిక్షణ మరియు సమతుల్య జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యోగా ఆసనాలు ప్రాణాయామం నిర్వహించారు. అంతేకాకుండా యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.



# సీఎం చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి: షర్మిల డిమాండ్

అమరావతి ( సింధూర దర్శిని) 21 జూన్ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 5,000, కేంద్రం వాటాగా రూ. 2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ. 7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా, కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు.



## జేఈఈలో 2 మార్కులతో ఫెయిల్.. ఇప్పుడు ఇస్రో సైంటిస్ట్!

**ఉత్తరప్రదేశ్:** పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి వైఫల్యాలనైనా విజయాలుగా మార్చుకోవచ్చని నిరూపించాడు మీరట్‌కు చెందిన యువకుడు సంకేత్ కుమార్. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కేవలం రెండు మార్కుల తేడాతో విఫలమైనా కుంగిపోకుండా, అదే పట్టుదలతో చదివి ఇప్పుడు ఏకంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో సైంటిస్ట్/ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, మోదీపురం వాసి అయిన సంకేత్ కుమార్, 2021లో దీవాన్ పబ్లిక్ స్కూల్‌లో 12వ తరగతి పూర్తి చేశాడు. అదే ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో కేవలం రెండు మార్కులతో అర్హత సాధించలేకపోయాడు. చాలా మంది ఒక ఏడాది వృథా చేసుకోవద్దని సలహా ఇచ్చినా, సంకేత్ మాత్రం తన కలను సాకారం చేసుకోవడానికే మొగ్గు చూపాడు. ఎలాంటి కోచింగ్ సెంటర్‌లో చేరకుండా కేవలం యూట్యూబ్ వీడియోలు, పాత ప్రశ్నపత్రాల సహాయంతో సొంతంగా చదువుకున్నాడు.ఆ తర్వాతి ఏడాదే జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ రెండింటిలోనూ విజయం సాధించి, తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగంలో సీటు సంపాదించాడు. అక్కడ కూడా తోటి విద్యార్థులంతా ప్రొపల్షన్, ఏరోడైనమిక్స్ వంటి ప్రాచుర్యం పొందిన సబ్జెక్టులను ఎంచుకుంటే, సంకేత్ మాత్రం వినూత్నంగా 'వైబ్రేషన్స్ అండ్ అకౌస్టిక్స్' అనే సబ్జెక్టును ఎంచుకున్నాడు. తన బ్యాచ్‌లో ఆ సబ్జెక్టును తీసుకున్న ఏకైక విద్యార్థి అతడే కావడం విశేషం. కోర్సు సమయంలో జపాన్‌కు చెందిన షిన్‌రా ఇంక్. సంస్థ నిర్వహించిన ఒక అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ప్రాజెక్ట్‌కు కూడా ఎంపికై మూడు నెలల పాటు పనిచేశాడు. ఐఐఎస్‌టీలో 8.2 సీజీపీఏతో ఉత్తీర్ణత సాధించిన తర్వాత అతనికి ఇస్రో నుంచి ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది. ఇంటర్వ్యూలోనూ విజయం సాధించి, ఇస్రో సైంటిస్ట్‌గా ఎంపికయ్యాడు. రాకెట్ వ్యవస్థల తుది పరీక్షలు నిర్వహించే మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో అతని మొదటి పోస్టింగ్ ఉండనుంది.తన విజయంపై సంకేత్ మాట్లాడుతూ.. "నా విజయానికి పూర్తి కారణం నా కుటుంబమే. నేను డ్రాప్ తీసుకున్నప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారు. కానీ, నా కుటుంబం నాకు అండగా నిలిచింది. ముఖ్యంగా మా అన్నయ్య ఆర్థికంగా ఎంతో మద్దతు ఇచ్చాడు. ఇస్రో ఇంటర్వ్యూకి వెళ్తున్నట్లు కూడా నేను ఇంట్లో చెప్పలేదు. ఎంపికయ్యాక వారికి సర్‌ప్రైజ్ ఇవ్వాలనుకున్నాను" అని తెలిపాడు.సంకేత్ విజయం పట్ల అతని తల్లిదండ్రులు సునీతా సింగ్, గుల్షన్ కుమార్, సోదరుడు హర్షిత్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. "మా కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మి, వారికి మద్దతుగా నిలవాలి. అప్పుడు వారే తమ విజయగాథలను స్వయంగా రాసుకుంటారు" అని వారు అన్నారు. సంకేత్ మాజీ ప్రిన్సిపాల్ అసీమ్ దూబే మాట్లాడుతూ, సంకేత్ క్రమశిక్షణ, పట్టుదల కలిగిన విద్యార్థి అని, అతని విజయం తనకు గర్వకారణమని పేర్కొన్నారు.

## ఢిల్లీలో అవార్డు అందుకున్న ఏపీ పోలీసులు.. పనితీరుకు కేంద్రం ప్రశంస

- పాస్‌పోర్ట్ దరఖాస్తుల వెరిఫికేషన్‌లో ఏపీ పోలీసులకు జాతీయ అవార్డు
- 2025 సంవత్సరానికి గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్' పురస్కారం
- డీజీపీ తరఫున అవార్డును అందుకున్న ఇంటెలిజెన్స్ ఎస్పీ ఎ. రమాదేవి
- పోలీసు శాఖ సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్న డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా



**ఢిల్లీ:** పాస్‌పోర్ట్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియలో ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరుకు గాను ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది. 2025 సంవత్సరంలో అందించిన సేవలకు గుర్తింపుగా 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్'ను ఏపీ పోలీస్ విభాగం కైవసం చేసుకుంది.న్యూఢిల్లీలో నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవా దివస్ వేడుకల్లో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తరఫున ఇంటెలిజెన్స్ విభాగం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) ఎ. రమాదేవి ఈ గౌరవప్రదమైన అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పోలీస్ శాఖ పనితీరు మెరుగుపడిందని తెలిపారు. ఇంటెలిజెన్స్ విభాగం, జిల్లాల ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్ల సమష్టి కృషితోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొంటూ ఆయన సిబ్బందిని అభినందించారు.

పౌరులకు అత్యంత కీలకమైన పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీస్ వెరిఫికేషన్‌ను వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్ర పోలీస్ శాఖ చూపిన చొరవకు ఈ అవార్డు నిదర్శనంగా నిలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యం మెరుగుపడినట్లు స్పష్టమవుతోంది.

# 'జై శ్రీరామ్' నినాదాలతో దద్దరిల్లిన ఢాకా

## ప్రభుత్వానికి హిందూ సంఘాల అల్టిమేటం

- బంగ్లాదేశ్‌లో శ్రీరాముడి విగ్రహ నిర్మాణాన్ని ఆపడంపై తీవ్ర వివాదం
- రాముడి చిత్రపటాన్ని అవమానించారంటూ హిందూ సంఘాల భారీ నిరసనలు
- నిందితులను అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వానికి 72 గంటల అల్టిమేటం
- అనుమతించకపోతే 64 జిల్లాల్లో రామాలయాలు నిర్మిస్తామని హెచ్చరిక
- మైనారిటీల హక్కులు, భద్రతపై మళ్లీ చర్చనీయాంశమైన తాజా పరిణామాలు



బంగ్లాదేశ్‌లో శ్రీరాముడి విగ్రహం నిర్మాణం చుట్టూ అలుముకున్న వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. రంగపూర్‌లో 81 అడుగుల భారీ రాముడి విగ్రహ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న ఇస్లామిక్ ఛాందసవాదులు, శ్రీరాముడి చిత్రపటాన్ని అవమానించారన్న ఆరోపణలతో హిందూ సంఘాలు భగ్గుమన్నాయి. నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజధాని ఢాకాలో వేలాది మంది హిందువులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. 'జై శ్రీరామ్' నినాదాలతో ఢాకా వీధులు మారుమోగాయి.హిందూ మహాజోత్ సహా పలు హిందూ సంఘాలు ఈ నిరసనలకు పిలుపునిచ్చాయి. ఢాకాలోని షాబాగ్ కూడలిలో సమావేశమైన నిరసనకారులు, అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్రెస్ క్లబ్ వెలుపల మానవహారం నిర్వహించగా, ఢాకా రిపోర్టర్స్ యూనిటీ (డీఆర్‌యూ) భవనం దగ్గర మరో నిరసన కార్యక్రమం జరిగింది. మరోవైపు, రంగపూర్‌లో ప్రదర్శన చేపట్టేందుకు ప్రయత్నించిన హిందువులను పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది.

### వివాదానికి కారణమైన విగ్రహ ప్రాజెక్ట్

బంగ్లాదేశ్‌లోని ఉత్తర గైబంధా జిల్లా పలాశ్‌బరిలో శ్రీ శ్రీ రాధా గోవింద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఒక ఆలయ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా 81 అడుగుల శ్రీరాముడి విగ్రహంతో పాటు, 50 అడుగుల శ్రీకృష్ణుడి విగ్రహం, 30 అడుగుల శివు డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాదాపు 22 కోట్ల బంగ్లాదేశ్ టాకాల (సుమారు రూ. 15.6 కోట్లు) అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రా జెక్ట్‌లో రాముడి విగ్రహ నిర్మాణం ఇప్పటికే 80 శాతం పూర్తయింది.అయితే, ఇస్లామిక్ గ్రూపుల నుంచి బెది రింపులు రావడంతో పనులు నిలిపివేసినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు హరిదాస్ చంద్ర దాస్ తెలిపారు. "మేము భయంతో ఉన్నాం. ఆ భయాందోళనల వల్లే పనులను తాత్కాలికంగా నిలిపివేశాం," అని ఆయన మీడియాకు వెల్లడించారు. సనాతన ధర్మంలో కీలకమైన దైవం విగ్రహ నిర్మాణంలో ప్రధాని తారిఖ్ రెహమాన్ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలు, మత సామరస్యాన్ని కాపాడేందుకే ఈ నిర్ణ యం తీసుకున్నామని, ఎవరి మత విశ్వాసాలను దెబ్బ తీయడం తమ ఉద్దేశం కాదని కమిటీ సలహాదారు శ్యామ్‌లాల్ కుమార్ మహంత ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రభుత్వానికి 72 గంటల అల్టిమేటం

ఈ నెల ప్రారంభంలో గైబంధాలో ఇస్లామిక్ గ్రూపులు నిర్వహించిన నిరసనలో, శ్రీరాముడి చిత్రపటంపై ఒక షూ ఉంచి అవమానించారని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదైనప్పటికీ ఇంతవరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, నిందితులను 72 గంటల్లోగా అరెస్ట్ చేయాలని హిందూ సంఘాలు అల్టిమేటం జారీ చేశాయి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించాయి. ఈ వివాదంపై శనివారం మత వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఒక మెమోరాండం సమర్పించనున్నారు. విగ్రహ నిర్మాణానికి తిరిగి అనుమతి ఇవ్వకపోతే, బంగ్లాదేశ్‌లోని 64 జిల్లాల్లో రామాలయాలను నిర్మిస్తామని హిందూ మహాజోత్ హెచ్చరించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

### మళ్లీ తెరపైకి మైనారిటీల భద్రత అంశం

సుమారు 8 శాతం హిందూ జనాభాతో బంగ్లాదేశ్‌లో అతిపెద్ద మైనారిటీ వర్గంగా ఉన్న హిందువుల భద్రత, హక్కులపై ఈ వివాదం మరోసారి ఆందోళనలను రేకెత్తించింది. గత మహమ్మద్ యూనస్ ప్రభుత్వ హయాంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తర్వాత హిందువులపై దాడులు పెరిగాయన్న నివేదికల నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రతి పౌరుడికి తమ మతాన్ని ఆచరించే హక్కు ఉందని ప్రధాని తారిఖ్ రెహమాన్ పదేపదే చెబుతున్నప్పటికీ, ఈ ఏడాది జనవరి 1 నుంచి మార్చి 31 మధ్య దేశంలో 133 మతపరమైన హింసాత్మక ఘటనలు నమోదు కావడం గమనార్హం.

# ఇదేం విధ్వంసం బాబోయ్.. 21 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టిన వైభవ్

- శ్రీలంక-ఏతో ట్రై-సిరీస్ ఫైనల్‌లో చెలరేగిన భారత యువ సంచలనం
- కేవలం 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన వైనం
- 21 ఏళ్ల క్రితం నెలకొల్పిన కౌశల్య వీరరత్నే రికార్డు బద్దలు
- మొత్తం 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్లతో 94 పరుగులతో విధ్వంసం
- ఆరు పరుగుల తేడాతో ఫాస్టెస్ట్ లిస్ట్-ఏ సెంచరీ చేజార్చుకున్న వైభవ్



భారత క్రికెట్‌లో ఓ కొత్త సంచలనం ఆవిర్భవించింది. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఓ యువ కెరటం అంతర్జాతీయ స్థాయి బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ ప్రపంచ రికార్డులను తిరగరాశాడు. శ్రీలంకలోని దంబుల్లా వేదికగా జరుగుతున్న ట్రై-నేషన్ సిరీస్ ఫైనల్‌లో శ్రీలంక-ఏ జట్టుపై భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 11 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి, లిస్ట్-ఏ క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.మ్యాచ్ ప్రారంభమైన తొలి ఓవర్ ఐదో బంతికే ఫోర్‌తో తన పరుగుల ఖాతా తెరిచిన వైభవ్, ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. శ్రీలంక బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. ఎదుర్కొన్న ప్రతీ బంతిని బౌండరీకి తరలించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపించాడు. ఈ క్రమంలో కేవలం 11 బంతుల్లోనే 5 ఫోర్లు, 5 సిక్సర్లతో హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. దీంతో 2005లో శ్రీలంక ఆటగాడు కౌశల్య వీరరత్నే 12 బంతుల్లో నెలకొల్పిన ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డు బద్దలైంది. 21 ఏళ్ల పాటు పదిలంగా ఉన్న ఈ రికార్డును వైభవ్ తుడిచిపెట్టేశాడు.

లీగ్ దశలో పెద్దగా రాణించలేకపోయిన వైభవ్, ఫైనల్ మ్యాచ్‌లో మాత్రం తన విశ్వరూపం ప్రదర్శించాడు. ఆరంభంలో పేసర్లను లక్ష్యంగా చేసుకుని లెగ్ సైడ్ బౌండరీలు బాదిన అతను, ఫీల్డింగ్ మార్పుల తర్వాత ఎక్స్‌ట్రా కవర్ మీదుగా బంతిని బౌండరీ దాటించాడు. మంచి బంతులను కూడా అలవోకగా సిక్సర్లుగా మలచడం అతని బ్యాటింగ్ నైపుణ్యానికి నిదర్శనం. ముఖ్యంగా ఎక్స్‌ట్రా కవర్ మీదుగా అతను బాదిన మూడు సిక్సర్లు ఇన్నింగ్స్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ (29 బంతుల్లో జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ రికార్డు) సమం చేసేలా కనిపించాడు. అయితే, సెంచరీకి కేవలం ఆరు పరుగుల దూరంలో ఇన్నింగ్స్ 9వ ఓవర్లో మిడ్-ఆఫ్ వద్ద క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే అతను 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో 94 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. సెంచరీ చేజారినప్పటికీ ఈ 15 ఏళ్ల కుర్రాడి అసాధారణ ప్రదర్శన యావత్ క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచింది.

# ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు.. డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్



కరీంనగర్ (సింధూర దర్శిని) 21 జూన్ : కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఇవాళ ఉదయం 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సు అలుగునూరు దాటి కాకతీయ కాలువ సమీపానికి చేరుకోగానే ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన డ్రైవర్ ప్రశాంత్, బస్సును రోడ్డు పక్కన ఆపివేశారు.క్షణాల్లోనే ఆయన బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ ద్వారాన్ని కూడా తెరిచి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. ప్రయాణికులు కిందకు దిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

# ఫాదర్స్ డే స్ఫూర్తి.. ఇద్దరు పిల్లలకు తల్లిగా మారిన ఓ నాన్న కథ!

- ఫాదర్స్ డే స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన కోల్‌కతా వాసి సువేందు సర్కార్
- కోవిడ్‌తో భార్య మృతి చెందడంతో ఇద్దరు పిల్లలను పెంచుతున్న సింగిల్ ఫాదర్
- చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి, తండ్రి బాధ్యత నిరాకరించడంతో అష్టకష్టాలు పడిన వ్యక్తి
- ఒక తండ్రి కూడా పిల్లలను పెంచగలడని నిరూపిస్తున్న సువేందు



ఫాదర్స్ డే సందర్భంగా ప్రపంచమంతా తండ్రి గొప్పతనాన్ని గుర్తుచేసుకుంటుంటే, కోల్‌కతాకు చెందిన సువేందు సర్కార్ జీవితం ఒంటరి తండ్రుల అకుంఠిత దీక్షకు, త్యాగనిరతికి నిలువుటద్దంలా నిలుస్తోంది. జీవితంలో ఎదురైన ప్రతీ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొని, ఇద్దరు పసిపిల్లలకు తల్లీతండ్రీ తానై సేవ చేస్తున్న ఆయన కథ ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రభుత్వ ఉద్యోగి అయిన సువేందు, అటు వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూనే, ఇటు పిల్లల ఆలనాపాలనలో ఏ లోటూ రాకుండా చూసుకుంటున్నారు. ఆయనకు రెండేళ్ల వయసులోనే సువేందు జీవితం కష్టాలమయంగా మారింది. ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో తల్లిని కోల్పోయారు. ఆ తర్వాత తండ్రి కూడా బాధ్యతను నిరాకరించడంతో బంధువుల ఇళ్లలో తలదాచుకుంటూ పెరిగారు. స్థిరమైన కుటుంబ వాతావరణం లేకపోయినా, పట్టుదలతో చదువుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఆ కలను సాకారం చేసుకునేందుకు హోటల్‌లో క్యాటరింగ్ బాయ్‌గా, మేనమామ మందుల దుకాణంలో సహాయకుడిగా చిన్నాచితకా పనులు చేశారు. ఆయన శ్రమ ఫలించి 2011లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడ్డారు. 2015లో వివాహం చేసుకున్న తర్వాత ఆయన జీవితం సాఫీగా సాగుతున్నట్లే కనిపించింది. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించారు. కానీ, ఆ సంతోషం ఎంతోకాలం నిలవలేదు. 2021లో యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్-19 మహమ్మారి ఆయన భార్యను బలితీసుకుంది. అప్పుడు ఆయన కుమారుడి వయసు ఒకటిన్నర సంవత్సరాలు, కుమార్తె వయసు కేవలం ఆరు నెలలు. భార్యను కోల్పోయిన దుఃఖం కన్నా, పసిపిల్లల భవిష్యత్తు గురించిన ఆందోళన ఆయన్ను చుట్టుముట్టింది. "ఒంటరిగా పిల్లల్ని ఎలా పెంచుతావు? వెంటనే మరో పెళ్లి చేసుకో" అంటూ బంధువులు, చుట్టుపక్కల వారు సలహాలు ఇచ్చారు. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యతే అనే సామాజిక అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ సువేందు తన ప్రయాణాన్ని ప్రారంభించారు. రాత్రిపూట పిల్లలు ఏడిస్తే ఓదార్చడం, పాలు పట్టడం నుంచి వారికి స్నానాలు చేయించడం, స్కూల్‌కు సిద్ధం చేయడం, అనారోగ్యం వస్తే ఆసుపత్రులకు తీసుకెళ్లడం వరకు ప్రతీ పనినీ తానే నేర్చుకున్నారు. ప్రస్తుతం ఆయన పిల్లల వయసు ఆరు, ఐదేళ్లు. వారే ఆయన ప్రపంచంగా బతుకుతున్నారు. సువేందు ఓ తండ్రిగా తన ఒంటరి ప్రయాణంలోని సంతోషాలను, కష్టాలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా (@suvendu5337) ద్వారా పంచుకుంటున్నారు. ఆయన పోస్టులు ఎంతోమందిని కదిలిస్తున్నాయి. ఫాదర్స్ డే సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ఆయన స్ఫూర్తిదాయక కథనాన్ని ప్రచురించింది. "ఒక తల్లి మాత్రమే కాదు, తండ్రి కూడా ఇంటి పనులు, పిల్లల సంరక్షణ, ఉద్యోగ బాధ్యతలను ఒంటిచేత్తో నిర్వహించగలడని సమాజానికి చూపించాలనుకుంటున్నాను" అని సువేందు తెలిపారు. చిన్నప్పుడు తనకు దక్కని తల్లిదండ్రుల ప్రేమను తన పిల్లలకు దూరం చేయకూడదనే సంకల్పంతో ఆయన జీవిస్తున్నారు. తల్లి లేని లోటును ఎవరూ తీర్చలేకపోయినా, ఒక తండ్రి తన పిల్లలకు సర్వస్వం కాగలడని సువేందు సర్కార్ నిరూపిస్తున్నారు.

# ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!




- ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు
- రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల
- తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు
- యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

**ముంబై:** రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (H1N1), ఇన్ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్‌ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్‌లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్‌ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం స్వల్ప లక్షణాలతోనే ఉన్నప్పటికీ, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సొంతంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని, లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## ఇదేందయ్యా ఇది... ఫ్లాట్ బాల్కనీలో టాయిలెట్, నెట్టింట నవ్వులు!

- బెంగళూరు ఫ్లాట్ బాల్కనీలో ఏర్పాటు చేసిన వెస్టర్న్ టాయిలెట్
- అద్దె ఇంటి కోసం వెళ్లిన యువతులు తీసిన వీడియో వైరల్
- సోషల్ మీడియాలో ఫన్నీ కామెంట్లతో నవ్వులు పూయిస్తున్న నెటిజన్లు
- బెంగళూరు రియల్ ఎస్టేట్ పోకడలపై సెటైర్లకు దారితీసిన ఘటన

**బెంగళూరు:** బెంగళూరులో అద్దె ఇంటి కోసం వెతుకుతున్న వారికి కొన్నిసార్లు ఊహించని అనుభవాలు ఎదురవుతుంటాయి. తాజాగా ఓ ఫ్లాట్ బాల్కనీలో ఏకంగా వెస్టర్న్ టాయిలెట్‌ను చూసి ఇద్దరు యువతులు షాక్ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తూ, నెటిజన్లను కడుపుబ్బా నవ్విస్తోంది. వివరాల్లోకి వెళితే, త్రిష అనే యువతి తన స్నేహితురాలితో కలిసి బెంగళూరులో అద్దె ఇంటి కోసం వెతుకుతోంది. ఈ క్రమంలో వారు చూసిన ఒక ఫ్లాట్‌లోని బాల్కనీలో ఫ్లష్ ట్యాంక్, జెట్ స్ప్రేతో సహా పూర్తిస్థాయి టాయిలెట్‌ను ఏర్పాటు చేసి ఉండటాన్ని చూసి ఆశ్చర్యపోయారు. చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ల నుంచి స్పష్టంగా కనిపించేలా ఉన్న ఈ "ఓపెన్ బాత్రూమ్" వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా, అది క్షణాల్లో వైరల్ అయింది.



రెడ్డిట్, ఎక్స్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో కూడా ఈ వీడియో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. ఈ వింత టాయిలెట్‌పై నెటిజన్లు ఫన్నీ కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. "ప్రకృతిని చూస్తూ ప్రకృతి పిలుపు" అని ఒకరంటే, "ఇంటి ఓనర్‌కు ప్రకృతి అంటే ఎంత ప్రేమో" అని మరొకరు సెటైర్ వేశారు. "గాలి, వెలుతురుకు లోటుండదు, ఎగ్జాస్ట్ ఫ్యాన్ అవసరమే లేదు" అని కొందరు చమత్కరించారు. బెంగళూరులో అధిక అద్దెలు, ఇరుకు గదుల గురించి తరచూ వచ్చే మీమ్స్‌కు ఇది కొత్త ఆజ్యం పోసిందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

# 28 ఏళ్లకే పీఎఫ్ నుంచి లక్ష తీస్తే.. రిటైర్మెంట్ వేళ ఎంత నష్టపోతారో తెలుసా?

- 28 ఏళ్ల వయసులో పీఎఫ్ నుంచి లక్ష విత్‌డ్రా చేస్తే భారీ నష్టం
- పదవీ విరమణ నాటికి రూ.11.78 లక్షల వరకు కోల్పోయే అవకాశం
- చక్రవడ్డీ (కాంపౌండింగ్) ప్రయోజనం కోల్పోవడమే ప్రధాన కారణం
- స్వల్పకాలిక అవసరాలకు పీఎఫ్ జోలికి వెళ్లొద్దని నిపుణుల సూచన
- ఉద్యోగం మారినప్పుడు పీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకోవడం ఉత్తమం



ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతా నుంచి చిన్న వయసులో డబ్బు విత్‌డ్రా చేయడం వల్ల పదవీ విరమణ నాటికి భారీ మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, 28 ఏళ్ల వయసులో ఒక ఉద్యోగి తన పీఎఫ్ ఖాతా నుంచి కేవలం రూ.1 లక్ష విత్‌డ్రా చేస్తే, 60 ఏళ్ల వయసు వచ్చేసరికి దాదాపు రూ.11.78 లక్షల వరకు నష్టపోతారని అంచనా. కాంపౌండింగ్ వడ్డీ ప్రయోజనాన్ని కోల్పోవడమే దీనికి ప్రధాన కారణం. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) అందించే ఈ పథకంలో జమ అయ్యే డబ్బుపై ఏటా వడ్డీ లభిస్తుంది. ప్రస్తుతం ఇది సుమారు 8.25%గా ఉంది. 'మనీకంట్రోల్' కథనం ప్రకారం, పీఎఫ్ ఖాతాలోని డబ్బును ఎక్కువ కాలం కొనసాగించడం వల్ల చక్రవడ్డీతో పదవీ విరమణ నాటికి భారీ నిధి సమకూరుతుంది. మధ్యలో డబ్బు తీయడం వల్ల ఆ మొత్తంపై భవిష్యత్తులో వచ్చే వడ్డీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది. ఉద్యోగులు తమ జీతంలో కొంత భాగాన్ని, యాజమాన్యం మరికొంత భాగాన్ని ఈపీఎఫ్ ఖాతాలో జమ చేస్తాయి. వైద్య ఖర్చులు, ఇంటి నిర్మాణం, నిరుద్యోగం వంటి ప్రత్యేక పరిస్థితుల్లో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, అత్యవసరం అయితే తప్ప పీఎఫ్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఐదేళ్ల సర్వీస్ పూర్తికాకముందే డబ్బు విత్‌డ్రా చేస్తే పన్ను కూడా చెల్లించాల్సి రావచ్చు. అత్యవసర ఆర్థిక అవసరాలకు వ్యక్తిగత రుణాలు లేదా ఇతర మార్గాలను అన్వేషించాలని, పదవీ విరమణ భద్రత కోసం ఉద్దేశించిన పీఎఫ్ నిధిని కాపాడుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఉద్యోగం మారినప్పుడు పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేయకుండా, కొత్త కంపెనీకి బదిలీ చేసుకోవడం వల్ల కాంపౌండింగ్ ప్రయోజనాలు నిరంతరాయంగా కొనసాగుతాయి.

## తమిళనాడులో ఘోర ప్రమాదం... అమ్మోనియా వాయువు లీకై ఏడుగురి మృతి



**చెన్నై:** తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24-25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

# నిలకడగా బంగారం, వెండి ధరలు.. ప్రధాన నగరాల్లో రేట్లు ఇలా!

**భారత మార్కెట్లో స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు**
**హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.1,46,080గా నమోదు**
**వెండి ధరలు కూడా నిలకడగానే**
**స్థానిక ఛార్జీల వల్ల ధరల్లో స్వల్ప మార్పులు**

దేశీయ బులియన్ మార్కెట్‌లో ఆదివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగాయి. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, బలపడుతున్న డాలర్ విలువ, ముడి చమురు ధరల్లో మార్పుల నేపథ్యంలో పసిడి ధరల్లో పెద్దగా కదలికలు కనిపించలేదు. గత కొన్ని రోజులుగా తీవ్ర ఒడిదుడుకులకు లోనైన ధరలు నేడు నిలకడగా ఉండటంతో కొనుగోలుదారులకు స్వల్ప ఊరట లభించింది. ప్రధాన నగరాల్లోని ధరల వివరాలను పరిశీలిస్తే.. హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,080 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,33,900గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,46,230గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,34,050 వద్ద ఉంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా నిలకడగానే ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, చెన్నై నగరాల్లో కిలో వెండి ధర రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,50,900గా ఉండగా, బెంగళూరులో రూ.2,50,000గా నమోదైంది. బంగారం కొనుగోలు చేసే ముందు స్థానిక నగల వ్యాపారుల వద్ద ధరలను సరిచూసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే, తయారీ ఛార్జీలు (మేకింగ్ ఛార్జీలు), స్థానిక పన్నుల కారణంగా తుది ధరలో స్వల్ప వ్యత్యాసాలు ఉండే అవకాశం ఉంటుంది.

# సినిమా న్యూస్

## హనుమాన్ 3D అద్భుతం.. మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తోంది: సాయి దుర్గా తేజ్



సూపర్ హీరో తేజ సజ్జ, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో ఈ ఏడాది విడుదలై సంచలన విజయం సాధించిన చిత్రం 'హనుమాన్'. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్, ఇప్పుడు సరికొత్త 3డి అనుభూతిని పంచేందుకు సిద్ధమైంది. జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా 3డిలో విడుదల కానున్న నేపథ్యంలో, చిత్ర బృందం హైదరాబాద్‌లో 3డి ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా సాయి దుర్గా తేజ్ మాట్లాడుతూ, "హనుమాన్ 3డి ట్రైలర్ అద్భుతంగా ఉంది. తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీతో మంచి సినిమా అందించాలనే నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డిల ప్యాషన్‌ను అభినందిస్తున్నాను. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంది. హనుమంతుడిని ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలుగుతుంది. జూన్ 25న అందరూ కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చి ఈ అద్భుతమైన అనుభూతిని పొందండి" అని కోరారు. హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, "నేను కూడా మీతో పాటే మొదటిసారి 3డి ట్రైలర్ చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమా కోసం నిర్మాతలు పడిన కష్టం తెరపై కనిపిస్తోంది. మీ అందరిలాగే నేను కూడా 3డిలో సినిమాను మళ్లీ థియేటర్లలో చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ ఇలాంటి సినిమాలో నటించే అవకాశం రాదు. ప్రేక్షకులు చూపించిన ప్రేమాభిమానాలకు నా కృతజ్ఞతలు" అని అన్నారు. ఈ టీమ్‌ను మళ్లీ కలవడం ఒక రీయూనియన్‌లా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "2డిలో 'హనుమాన్' చిత్రాన్ని ఆదరించినట్లే, 3డిలో కూడా ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను" అని తెలిపారు. మరో నిర్మాత చైతన్య రెడ్డి, "ప్రేక్షకుల ఆదరణకు ప్రతిగా ఏదైనా ఇవ్వాలనే ఆలోచనతోనే ఈ సినిమాను 3డిలోకి మార్చాం. అత్యాధునిక టెక్నాలజీతో సిద్ధం చేసిన ఈ వెర్షన్ గొప్ప అనుభూతినిస్తుంది" అని వివరించారు. దాదాపు 600 మంది టెక్నీషియన్లు మూడు నెలల పాటు శ్రమించి 3డి వెర్షన్‌ను సిద్ధం చేశారని 3డి కిరణ్ తెలిపారు. హీరోయిన్ అమృత అయ్యర్, సంగీత దర్శకుడు గౌర హరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, 3డిలో సినిమా చూడటం ఒక గొప్ప అనుభవంగా ఉంటుందని, జూన్ 25 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ కు 'ఓజీ2' కథ చెప్పిన సుజీత్.. ఫ్యాన్స్‌కు పూనకాలే!




**పవన్ కళ్యాణ్ 'ఓజీ' సీక్వెల్ (ఓజీ2) పనులు ప్రారంభం**

**దర్శకుడు సుజీత్, పవన్ మధ్య చర్చలు**

**ఇచ్చిన మాట ప్రకారం ఓజీ యూనివర్స్‌పై దృష్టి పెట్టిన పవన్**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సీక్వెల్‌పై కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఓజీ2 కోసం ప్రీ-ప్రొడక్షన్ చర్చలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. దర్శకుడు సుజీత్... పవన్ కు ఓజీ2 కథ వినిపించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సోషల్ మీడియా ద్వారా ఓ ప్రకటన విడుదల చేసింది. ఇచ్చిన మాట ప్రకారం చర్చలు మొదలయ్యాయని, దర్శకుడు సుజీత్ ... పవన్ తో సమావేశంలో పాల్గొన్నారని వెల్లడించింది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ క్రైమ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'దే కాల్ హిమ్ ఓజీ' (2025) చిత్రంపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విజన్ తనకు ఎంతగానో నచ్చిందని, దీనిని ఒక యూనివర్స్‌గా (సీక్వెల్స్, ప్రీక్వెల్స్) విస్తరించే ఆలోచన ఉందని పవన్ కళ్యాణ్ గతంలో పలు సందర్భాల్లో తెలిపారు. ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతుండటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం క్రియేటివ్ వర్క్స్ కార్యాలయంలో దర్శకుడు సుజీత్, పవన్ మధ్య చర్చలు జరగడం ఓజీ2 ప్రాజెక్ట్‌పై కదలిక మొదలైందనడానికి సంకేతంగా నిలుస్తోంది. ఈ వార్త తెలియగానే పవన్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. ఓజీ2 హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టులు, మీమ్స్ ట్రెండ్ అవుతున్నాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడే అవకాశం ఉంది.

## అదరగొడుతున్న 'జిగితార'.. కిరణ్ అబ్బవరం కొత్త పాటకు సూపర్ రెస్పాన్స్

**యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ'**

**సినిమా నుంచి 'జిగితార' అనే రొమాంటిక్ సాంగ్ విడుదల**

**మణిశర్మ సంగీత సారథ్యంలో కార్తీక్ పాడిన ఈ పాట**

**'బేబీ' నిర్మాతలు నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు**

**వచ్చే ఏడాది జూలైలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు**

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా, 'బేబీ' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన నిర్మాతలు సాయి రాజేష్, ఎస్.కె.ఎన్. నిర్మిస్తున్న తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'జిగితార' సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. తిరుపతిలో జరిగిన ఓ భారీ సంగీత కార్యక్రమంలో ఈ పాటను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. ప్రేమలో ఉన్న ఓ యువకుడు తన మనసులోని భావాలను వ్యక్తపరిచేలా ఈ 'జిగితార' పాటను అద్భుతంగా చిత్రీకరించారు. లెజెండరీ సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన మనోహరమైన మెలోడీ సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ గాయకుడు కార్తీక్ తన మధురమైన స్వరంతో పాటకు ప్రాణం పోశాడు. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం




పాటలోని భావోద్వేగాలను లోతుగా ఆవిష్కరించింది. విడుదలైన క్షణం నుంచి సోషల్ మీడియాలో ఈ పాటకు అద్భుతమైన స్పందన వస్తోంది. మణిశర్మ, కార్తీక్, కిరణ్ అబ్బవరం కాంబినేషన్‌ను అభినందిస్తూ శ్రోతలు కామెంట్లు పెడుతున్నారు. ప్రేమ, కుటుంబ బంధాల చుట్టూ తిరిగే రొమాంటిక్ డ్రామాగా 'చెన్నై లవ్ స్టోరీ' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయి రాజేష్ కథ అందించగా, రవి నంబూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న కిరణ్ అబ్బవరం కెరీర్‌కు ఈ సినిమా మరో మైలురాయి అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. సినిమా విడుదలకు ముందే 'జిగితర' పాట రూపంలో వచ్చిన ఈ సానుకూల స్పందన, సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచుతోంది.



## వెంకటేష్, కల్యాణ్ రామ్‌తో అనిల్ రావిపూడి కొత్త సినిమా

**దర్శకుడి రక్తంతో విజయతిలకం దిద్దుతూ ఫన్నీ వీడియో విడుదల**

**కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా ఎంపిక**

**రేపటి నుంచి షూటింగ్ ప్రారంభం, 2027 సంక్రాంతికి రిలీజ్**

**సంగీత దర్శకుడిగా జీవీ ప్రకాశ్ కుమార్**

విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ తొలిసారి కలిసి నటిస్తున్న భారీ మల్టీస్టారర్‌కు సంబంధించిన ప్రమోషన్లు వినూత్నంగా మొదలయ్యాయి. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభానికి ఒక రోజు ముందు, చిత్ర యూనిట్ 'కత్తిలాంటి ఐడియా' పేరుతో ఒక సరదా వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

షైన్ స్క్రీన్స్ నిర్మాణ సంస్థ షేర్ చేసిన ఈ ప్రమోషనల్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి ఒక కత్తి పట్టుకుని, "ఎప్పుడూ ఐడియాలు నేనే ఇవ్వాలా" అంటూ సరదాగా అసహనం వ్యక్తం చేస్తారు. వెంటనే వెంకటేష్ ఆయన చేతిని కత్తితో సరదాగా కోసి, ఆ రక్తంతో విజయ తిలకం దిద్దుతారు. ఆ తర్వాత కల్యాణ్ రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా అదే అనుసరించడంతో అనిల్ రావిపూడి ఫన్నీగా స్పందిస్తారు. రాయలసీమ నేపథ్యం అనగానే ఫ్యాక్షన్ అనుకోవద్దని, ఇది పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని ఆయన ఈ వీడియో ద్వారా స్పష్టం చేశారు.

ఈ సినిమా జూన్ 22 నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది. ఇటీవలే హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తుండగా, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సౌత్ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తన సినిమాలకు విభిన్నంగా ప్రచారం చేయడంలో పేరున్న అనిల్ రావిపూడి, ఈసారి కూడా అదే శైలిని కొనసాగించారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662